



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 15, ఆగస్టు, 2025




2లో

## భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా

# ముందస్తు చర్యలు

### మంత్రులు పొంగులేటి, తుమ్మల, సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్)- రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు.



2లో


- మంత్రులు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వరద సహాయక చర్యల కోసం జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలు విడుదల
- భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు

## వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా

# పటిష్ట చర్యలు..



ఖమ్మం, సూర్య బ్యూరో ఆగస్టు -14 : వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారీ నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సీఎస్ కే. రామకృష్ణారావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.



## నీట మునిగిన బిసి కాలనీ

### స్పందించిన మున్సిపల్ కమిషనర్

### సమస్య పరిష్కార దిశగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిలోని పేరాయి గూడెం బిసి కాలనీలో రాత్రి అకాల వర్షానికి డ్రైన్ వ్యవస్థ సరిగా లేక అక్కడున్న ఇళ్లలోనికి నీరు చేరింది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వీధులలో, ఇండ్లలోనికి నీరు చేరటంతో అనేక అవస్థలు పడక తప్పటం లేదు. ఇప్పటికే పేరాయిగూడెం డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని,నీటి సరఫరా లేక ప్రజల ఇబ్బందిని సూర్య దినపత్రికలో ఈనెల 9న ప్రచురితం అయినా విష్యం విదితమే. 2వ పేజీలో...














సూర్య
www.suryaa.com
శుక్రవారం 15, ఆగస్టు, 2025

# నీట మునిగిన బిసి కాలనీ

మొదటి పేజీ తరువాయి





నీరు పైనుండి కిందికి వెళ్ళు మార్గం సరిగా లేకపోవటమే కారణం కాగా డ్రైన్ ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉంది.రాత్రంతా కాలనీలో,రోడ్లపైకి, ఇళ్ళలోనికి నీరు చేరి అనేక అవస్థలు ఎదుర్కుంటున్నారు.

### రంగంలోనికి మున్సిపల్ కమిషనర్

కాలనీ వాసుల గోడు తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ నాగరాజు వెంటనే తన సిబ్బందితో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి నీరు నిలిచిపోకుండా ఆయా ప్రాంతాలలో జెసిబి సహాయంతో శుభ్రం చేపించారు.

### శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కమీషనర్ స్పందించి తక్షణమే చేయించారు.కానీ ప్రతిసారి ఈ రకంగా నీట మునిగి ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపవలసిందిగా బీసీ కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే











**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)**- 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులలో అత్యుత్తమ ప్రతిభ ను కనబరిచిన కార్మికులను యాజమాన్యం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఏరియా జెనరల్ మేనేజర్ కృష్ణయ్య మాట్లాడుతూ విధులలో వీరు కనబరిచిన క్రమశిక్షణ కష్టం శ్రమను గమనించిన సింగరేణి సంస్థ మిమ్మల్ని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయబడిందని, ఇదే స్ఫూర్తితో పని చేయాలని తోటి ఉద్యోగులకు కూడా మీరు స్ఫూర్తిదాయకంగా ఉండాలని మీరు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కావడంలో మీ కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు ఉన్నాయని తెలిపారు.ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా బండి సీతారాములు, (ఫిట్టర్), కె.ఓ.సి-2, ఉత్తమ (ఎన్.సి.డబ్ల్యు.ఎ) ఉద్యోగి వీరిని కొత్తగూడెంలో సి అండ్ యం.డి. యాన్. బలరాం చేతుల మీదుగా సన్మానము చేయబడుననీ తెలిపారు.దారావత్ గోపి సింగ్ - ఈ.పి. ఆపరేటర్, జె.కె.5 ఓసి,(ఉత్తమ ఉద్యోగి),అరికల లక్ష్మన్ రావు, ఈ.పి. ఆపరేటర్, జె.కె.5 ఓసి,(ఉత్తమ ఉద్యోగి),గుగులోత్ బసు ఎలక్ట్రీషియన్, కె.ఓ.సి-2 (ఉత్తమ ఉద్యోగి), తుమ్మ రాజేశ్వర్ రావు - హెడ్ ఓవర్మన్, కె.ఓ.సి-2 (ఉత్తమ ఉద్యోగి), రామచంద్రపురపు హేమంత్ కుమార్ - జనరల్ మజ్దూర్, సి.హెచ్.పి.(ఉత్తమ ఉద్యోగి),ఉత్తమ ఉద్యోగులను ఇల్లందు ఏరియా సి.ఇ.ఆర్. క్లబ్ జె.కె. కాలనీ లో జరిగే వేడుకలలో జి.యం వి.కృష్ణయ్య చేతుల మీదుగా సన్మానం చేయబడుననీ తెలిపారు. కావున ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరు కావాలని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం కోరారు.

# బ్రైట్ మైండ్స్ ప్లేస్కూల్ లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)** - పట్టణంలోని సుందరయ్యనగర్ బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపికలు, కృష్ణుడు వేషధారణలతో ఆకట్టుకోగా, కోలాటాలు అడి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేయగా, సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా నిర్వహించిన వేడుక అందరిని ఆకట్టుకుంది. చిన్నారుల తల్లిదండ్రులను భాగస్వాములను చేయడంతో పాఠశాల ఆవరణలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాంబాబు మాట్లాడుతూ పిల్లలకు చిన్ననాటి నుంచే తెలుగు సంస్కృతి సాంప్రదాయాల మీద అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమా, గ్రీష్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు

మొదటి పేజీ తరువాయి

అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా రూ. కోటి చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోటఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదవుతున్నప్పటికీ, చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామంలో గరిష్టంగా 125 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనదని తెలిపారు. ఎటువంటి పంట, ఆస్తి నష్టం లేదా వరద ప్రభావం ఇప్పటివరకు సంభవించలేదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారని తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణ స్పందన కోసం జిల్లాలో విస్తృత ఏర్పాట్లు చేశామని వివరించారు. జిల్లాలో భద్రాచలంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం, పాల్వంచలో ఎస్‌టిఆర్‌ఎఫ్ బృందం, అలాగే కొత్తగూడెం డివిజన్ పరిధిలోని చాతకొండ పోలీస్ బెటాలియంలో 100 మంది శిక్షణ పొందిన సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వరంగల్ లో వచ్చిన వరదలకు ప్రజలకు సహాయం అందించేందుకుగాను పాల్వంచ ఎస్డిఆర్‌ఎఫ్ బృందం పంపించామని తెలిపారు. అదేవిధంగా రోపులు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, హ్యాండ్ మైకులు వంటి అత్యవసర పరికరాలు జిల్లా, మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, వ్యవసాయశాఖ అధికారి బాబురావు, ఓఎస్‌డి వెంకటరమణ, ఏవో అనంత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పటిష్ట చర్యలు...

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయల చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. రోడ్ డ్యామేజ్, క్యాజ్ వే ల డ్యామేజ్, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ల డ్యామేజ్ ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. వైద్యపరంగా అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బందికి ఎటువంటి సెలవులు ఇవ్వరాదని, సెలవుల్లో ఉన్న వారిని రీకాల్ చేయాలని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలకు ఒక ప్రిన్సిపల్ కార్యదర్శి స్థాయి అధికారిని నియమించి, పర్యవేక్షణ చేస్తున్నట్లు అన్నారు. ఎక్కడ అనుకోని సంఘటనలు జరిగిన ఎస్డిఆర్‌ఎఫ్, ఎన్డిఆర్‌ఎఫ్ బృందాలను ప్రాపర్ గా వినియోగించాలన్నారు. వచ్చే వరద పరిస్థితి ముందుగా తెలుసుకుంటే, నష్ట నివారణ చర్యలు పకడ్బందీగా చేపట్టవచ్చని అన్నారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితి నైనా ఎదుర్కొనడానికి సన్నద్ధంగా ఉందని తెలిపారు. కలెక్టర్ స్థాయిలో పరిష్కరించే సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆపై ఉన్నతాధికారులకు పంపితే త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని మంత్రి అన్నారు. లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు సమస్యలు లేవని, ఆకేరు, మున్నేరు, పాలేరు, వైరా, లంకాసాగర్ లు నిలకడగా ఉన్నాయని, ప్రమాదకర స్థితిలో లేవని అన్నారు. పొరుగున ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో వర్షపాతాన్ని బట్టి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించామన్నారు. రేపు, ఎల్లుండి వాతావరణ ప్రభావాన్ని బట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. కల్వర్టు లు, క్యాజ్ వేల దగ్గర ప్రజలు దాటకుండా చూడాలని, చెరువులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి అన్నారు. లిసిఎస్ కే. రామ కృష్ణారావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లాలో ఎన్ని రోడ్లు, క్యాజ్ వే లు బ్లాక్ అయినది నివేదిక సమర్పించాలన్నారు. అందరూ మండల అభివృద్ధి అధికారులు, తహసీల్దార్ లు, మునిసిపల్ కమిషనర్లు వారి వద్ద అందుబాటులో ఉన్న వరద సహాయక పరికరాల వివరాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ డ్యామేజ్, పవర్ కట్ జరిగిన ప్రదేశాల వివరాలు ఇవ్వాలన్నారు. జిల్లాలోని అన్ని చెరువులు సర్ ప్లస్ స్థాయిలో ఉండరాదని, గరిష్టంగా 85 నుండి 90 శాతం నీరు ఉండేలా చూడాలన్నారు. ఎస్డిఆర్‌ఎఫ్ మరో టీమ్ జిల్లాకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాలు పడిన చోట యుద్ధప్రాతిపదికన పారిశుధ్య చర్యలు చేపట్టాలని, ఫీవర్ సర్వే ప్రారంభించాలని, పరీక్షలు ర్యా%శీ%డం గా చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎం. వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పాలత, వాణిశ్రీ, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా అగ్నిమాపక, ఎన్డిఆర్‌ఎఫ్, ఎస్డిఆర్‌ఎఫ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం...

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**ఏరియా ఆసుపత్రిలో డిజిటల్ ఎక్సరే సేవలు ప్రారంభం**





అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- రక్తదానం మహాదానమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం పట్టణపరిధిలోని ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బ్లడ్ బ్యాంక్, అత్యాధునిక డిజిటల్ ఎక్సరే సెంటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.మనిషి ప్రాణాలను కాపాడే గొప్ప సేవ రక్తదానం అనే భావంతో ఈ శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులు మహిళలు ప్రజా ప్రతినిధులు రక్తం దానం చేసి రక్తదానం మహాదానం అని నిరూపించారు.ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆసుపత్రి రక్తనిధిలో భద్రపరిచి అత్యవసర సమయాల్లో పేదలు ప్రమాదంలో గాయపడిన వారు ప్రసవ సమయంలో అవసరం ఉన్న తల్లులకు ఉచితంగా అందించనున్నట్టు ఆసుపత్రి వైద్యులు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని ఒక్క బాటిల్ రక్తం ముగ్గురికి ప్రాణం పోస్తుందన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడూ సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే ఆసుపత్రిలో నూతన డిజిటల్ ఎక్సరే యూనిట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వైద్య సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల జడ్పీటిసి ఎన్నికల్లో టిడిపి విజయం

**హర్షం వ్యక్తం చేసిన తెదేపా నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పులివెందుల ఒంటిమిట్టలో జరిగిన జడ్పీటిసి ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులు ఘనవిజయం సాధించడం పట్ల పట్టణంలోని తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ మాట్లాడుతూ ఏపీ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. 30 సంవత్సరాల నుండి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్న జగన్మోహన్ రెడ్డి అరాచకానికి నేడు కూటమి ప్రభుత్వం సంకెళ్ళు తీసిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రానున్న ఎన్నికల్లో రెండు తెలుగురాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయాలను సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రమేష్ బాబు, తెదేపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పాలముల బాలకృష్ణ, దేశావత్ శ్రీహరి, సీనియర్ నాయకులు కారు నరసన్న, మైప బాలరాజు, అయ్యోరి నాగరాజు, కందిరవి, దగ్గుల లింగయ్య, దాసరి గోపాలకృష్ణ, నవీన్, రాజేష్, శ్రీవేద్, వినీత్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి విద్యాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రాంతి విద్యా సంస్థల డైరెక్టర్ సోమరౌత్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్రాంతి విద్యా సంస్థల కరస్పాండెంట్ పానుగంటి సమత శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కృష్ణాష్టమి వేడుకలు అనేది భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు నేటితరం తెలుసుకోవలసినటువటి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు నని మంచి చెడుల విచక్షణము ,ధర్మానికి- అధర్మానికి మధ్య గల భేదాలను తెలుసుకోవటానికి జీవన సాఫల్యం అంతరార్థాన్ని గ్రహించడానికి శ్రీకృష్ణుని జీవన విధానం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. లోకం తీరుతెన్నులు జీవన సత్యాలు వంటి అనేకమైన సాంఘిక జీవనాన్ని గూర్చి శ్రీకృష్ణుని జీవితం స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. ఈ వేడుకలలో విద్యార్థులు వివిధ సాంప్రదాయ వేషధారణలో అలరించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గోకులం వేడుకలలో శ్రీకృష్ణ గోపికల వేషధారులై విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సొంఠ లక్ష్మి, అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్‌ను సన్మానించిన నాయకులు**

**కార్యాలయంలో కళాకారుల దేశభక్తి, జానపద గీతాల ఆలాపన**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - నేతాజీ యువజన సంఘం 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని ఆ సంఘం కార్యాలయంలో నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పించి, కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా సమాజానికి ఎస్.జె.కె. అహ్మద్ చేస్తున్న సేవలను అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ పాల్వంచ పట్టణ ఉపాధ్యక్షుడు భార్గవ్ సాయి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎం.డి. మంజూరు, తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు ఆయనను ఘనంగా సన్మానించారు. నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ నేతృత్వంలో మరెన్నో సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ "సమాజానికి సేవ చేయడమే కాదు, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కూడా చాలా అవసరం అని అన్నారు. సమాజసేవతో పాటు ప్రజలకు చట్టాలపై పూర్తిగా అవగాహన కల్పించడానికి కూడా నేతాజీ యువజన సంఘం కృషి చేస్తోందన్నారు. పేద విద్యార్థులకు అండగా ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేపట్టాం. కరోనా సమయంలో కూడా శానిటైజర్లు, మాస్కులు అందజేసి, కరోనాపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాం అని తెలిపారు. ప్రస్తుతం యువకులకు క్రీడా స్ఫూర్తి, దేశభక్తి పెంపొందిస్తున్నాం. నేతాజీ యువజన సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు ముందుముందు ఇలానే కొనసాగిస్తూనే ఉంటాం" అని ఆయన స్పష్టం చేశారు.అనంతరం జరిగిన దేశభక్తి గీతాల ఆలాపన కార్యక్రమంలో సినీ జానపద గాయకులు పెద్దిపాక విజయ్, న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు షేక్ ఖాసిం, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ బాషా తమ పాటలతో అందరిని అలరించి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అక్బర్, అబ్దుల్ రజాక్, అబ్దుల్ రావూఫ్, ఎం. సంతోష్, పి.రమేష్, ఉబ్బెన శ్రీను, ఓలపల్లి రాంబాబు, సక్కుబాయి, విజయ, ప్రవళిక, హరి సాయిరాం, చిమ్మి నాయుడు, బవ్ సింగ్, ఎం.డి. ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) - గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో భద్రాచలం ఏజెన్సీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐటిడి ఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ అన్నారు.వాగులు, వంకలు పొంగి లో తొట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లమీదకు వరద నీరు చేరి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కనుక లోతట్టు ప్రాంతాలు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలను వాగులు వంకల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి ప్రాంతాలకు వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని తెలిపారు.తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున ఏజెన్సీ గిరిజనులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోని,కాచి వడబోసిన మంచినీటినే తాగాలని, పరిసరాల ముందు నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలని, విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.గిరిజన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీ వసతి కేంద్రాలకు తరలించాలని,గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల పట్ల హెచ్ఎం వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు ఎవరు వారి ఇన్స్టిట్యూషన్ పరిధిలోని వాగులు వంకలకు వెళ్లకుండా చూడాలని, ఇన్స్టిట్యూషన్లలో పరిశుభ్రత పాటించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రజల కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తున్న ప్రజలు**

**గురుకులాల విద్యను నిర్వీర్యం చేస్తున్న రేవంత్ సర్కార్**

**అబద్ధాలు ప్రచారం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎక్స్ ఎమ్మెల్యే రేగా కాంతారావు**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- ప్రజలకు అబద్ధం మాటలు చెప్పి నమ్మించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తరువాత ప్రజల కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ప్రజల ఉసురు తగులుతుందని అబద్దాలు ప్రచారం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్యఅని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు.గురువారం భద్రాచలం పట్టణంలో ఉన్న రెడ్ల సత్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పిన మోస పూరిత మాటలను గుర్తించిన రాష్ట్ర ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పై అసంతృప్తిగా ఉన్నారన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ రాష్ట్రంలోనే విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఉన్నత విద్య కోసం బిఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకులాలు ఏర్పాటు చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గురుకులాల్లో విద్యార్థులు చదువుకుంటే తమను ప్రశ్నిస్తారని, మాపై తిరుగుబాటు చేస్తారని ముందు ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను గాలికి వదిలేసిందని, కాంగ్రెస్ సర్కారు పాలనలో గురుకులాల్లో పాయిజన్ కేసులు ఎక్కువ అవుతున్నాయని రేవంత్ ప్రభుత్వంపై విరుచుక పడ్డారు. తెల్లం వెంకట్రావు బిఆర్ఎస్ పార్టీ బిక్షతో గెలిచి భద్రాచలం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరేనని చెపుతున్నా ఎమ్మెల్యే వెంకట్రావు భద్రాచలం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు ఏమి చేశారో ప్రజలకు చెప్పాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత జరిగిన అభివృద్ధి ఏమి లేదని ప్రభుత్వపై ధ్వజమెత్తారు.భద్రాచలం నుంచి వెంకటాపురం వరకు ప్రజల ప్రయాణించే పరిస్థితి లేదని ప్రయాణం చేయాలంటే నరక వేతన అనుభవిస్తున్నారని రోడ్లన్నీ పాడైపోతే కనీసం కనీసం ఎమ్మెల్యే పట్టించుకునే పాపాన పోలేదని ప్రయాణం చేయాలంటే నియోజకవర్గ ప్రజలు నానా అవస్థలు పడుతుంటే మంత్రులు అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు.ఇకపోతే చర్ల మండలం కాలు పేరు ప్రాజెక్టులో కూడిక తీసి పరిస్థితి కూడా లేదన్నారు.ఆరు గ్యారెంటీల పేరుతో 120 హామీలు ఇచ్చి ఒకటి కూడా నెరవేర్చలేని అసమర్థత ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. త్వరలో రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ పూర్ణచంద్రరావు, కోల రాజు, కొల్లం ప్రేమ్ కుమార్, మహిళ విభాగం అధ్యక్షురాలు సీతామాలక్ష్మి, దుమ్ముగూడెం మండల టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య ఆశయాల సాధనకు పునరంకితమవుదాం

**కర్తవ్యాల అమలే అమరులకిచ్చే ఘన నివాళి**

**సీపీఐ రాష్ట్ర మహాసభలు ప్రజాసమస్యల పరిష్కారానికి దోహదపడతాయి**

**రాజకీయ చైతన్యంతో పార్టీ శ్రేణులు ప్రజల్లో మమేకం కావాలి**

**జిల్లా సమగ్రాభివృద్ధి సమస్యల పరిష్కారమే అజెండాగా ఉద్యమాలు నిర్మిద్దాం**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం**

**జిల్లా కార్యవర్గ సమావేశంలో కార్యదర్శి సాబీర్ పాషా**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** పేదలు, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం తుది శ్వాస వరకు పరితపించిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమరజీవి బీ అయోధ్య ఆశయాల సాధనకు పునరంకితమవుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు అధ్యక్షతన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ, ప్రజా సంఘాలను గ్రామ శాఖల నుండి బలోపేతం చేసి పార్టీ ఇచ్చే కర్తవ్యాలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే అమరులకు మనమిచ్చే ఘనమైన నివాళులని తెలిపారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ఈ నెల 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కేంద్రంగా జరుగనున్నట్లు, ఈ మహాసభలు పార్టీ పురోగతికి ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడే విధంగా చర్చలు తీర్మానాలు చేయబోతున్నట్లు ప్రకటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల, దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై పూర్తి అవగాహన పెంచుకుంటూ సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమవుతూ జిల్లాలో సిపిఐ ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సమగ్ర అభివృద్ధి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఉద్యమాలు నిర్మిద్దామని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానేని అన్నారు. సమ సమాజ స్థాపన-సోషలిస్టు రాజ్య సాధనే కమ్యూనిస్టుల లక్ష్యమని, అందుకోసం ఎటువంటి త్యాగాలకైనా వెనకాల పోమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కునేందుకు సిపిఐ సిద్ధంగా ఉందని, పొత్తులు సర్దుబాట్లు ఎన్నికల వచ్చినప్పుడు నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి పంచాయతీలో సిపిఐ కి ప్రాతినిధ్యం వచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, నారాటి ప్రసాద్, సర్రెడ్డి పుల్లారెడ్డి, నున్న లక్ష్మీకుమారి, ఎస్ డి సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, సలిగంటి శ్రీనివాసరావు, చంద్ర నరేంద్ర కుమార్, కమటం వెంకటేశ్వర్లు, దేవరకొండ శంకర్, అడుసుమల్లి సాయిబాబా, కంచర్ల జమలయ్య, భూక్యా దసురు, జి వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్, బంధం నాగయ్య, అడ్డగర్ల తాతాజీ, మువ్వ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పిఎఫ్ ఇన్సూరెన్స్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

**గోదాములు నిర్మించాలి**

**కార్మికులకు రెస్ట్ షెడ్డు ఏర్పాటు చేయాలి**

**జిసిసి చైర్మన్ కు విన్నవించిన మల్లెల వెంకటేశ్వర్లు**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** జిసిసి లో పనిచేస్తున్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల అమాలి అండ్ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ ఆధ్వర్యంలో జిసిసి చైర్మన్ టియుసిఐ కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు సమర్పించారు. గురువారంఇల్లందు కార్యాలయానికి వచ్చిన నూతన గిరిజన కార్పొరేషన్ చైర్మన్ ఎం తిరుపతి, కే. సమ్మయ్య, డిఎం ను వారు కలిసి సమస్యలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా మల్లెల వెంకటేశ్వర్లు వారికి వివరిస్తూ, జిసిసిలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు ఉమ్మడి రాష్ట్రంలో పీఎఫ్ సౌకర్యం కల్పించారని గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఈ కార్మికులకు పిఎఫ్ కట్టడం లేదని పిఎఫ్ తోపాటు ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, కార్మికులకు కార్యాలయం ఆవరణలో రేస్ట్ షెడ్ నిర్మించే విధంగా చర్యలు తీసుకుని ఈ కార్మికులకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తూ జిసిసి సివిల్ సప్లై లో స్టోర్ చేసుకోవడం కొరకు ఇల్లందులో గోడంలు లేవని దీని మూలాన స్టాకు నిల్వ ఉంచే పరిస్థితి లేదన్నారు. వెంటనే గోదాం నిర్మాణాలకు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించే విధంగా కృషి చేయాలని, చైర్మన్ భద్రాచలం డిఎంను కోరారు. దీనికి అధికారులు సానుకూలంగాస్పందిస్తూ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజర్ నరసింహారావు, అకౌంటెంట్ భూషయ్య తోపాటు హమాలి యూనియన్ సీనియర్ కార్మికులు భాగ్య శీను, మోటం సంపత్ పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించిన బిజెపి నేతలు





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.ప్రతి ఇంట్లో త్రివర్ణ పతాకాన్ని ఎగరనివ్వండి. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, రండి మన జాతీయ జెండాను ఎగురవేద్దాం!. మాతరం మాతరం వందేమాతరం!. భారత్ మాతకు జిందాబాద్.అనే నినాదాలు తో అయ్యప్ప గుడినుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేయటంజరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబెర్ కుంజా ధర్మా, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్,జిల్లాకౌన్సిలర్ నిడదవోలు నాగబాబు. మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సి హెచ్ వెంకన్న, మండల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్ సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు.ములిశెట్టి రాంమోహన్ రావు పిసి కేశవ్, చక్రవర్తి, ఓబిసి మండల నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు,యువమోర్చ జిల్లా ప్రదాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, బిజెవైఎం నాయకులు ఏ . హరీష్ సాయి లక్ష్మణ్ బూత్ అధ్యక్షులు దురుసోజు పాండు రామాచారి గార్లపాటి శ్రీను, డిగ్రీ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు, హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో గొల్లగూడెం నుండి సర్వాయి పాడు బంజర వరకు రూ 1కోటి 40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన బిటి రోడ్డు, హై లెవెల్ బ్రిడ్జి ను శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వం పట్టించుకోని రోడ్డు, హై లెవెల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అయినటువంటి కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పథకం, రైతు బీమా, రైతు భరోసా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ( రైతు కూలీలకు), 200 యూనిట్ల కరెంటు బిల్లు ఫ్రీ, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ప్రయాణాలు, ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి రూ 5 లక్షల ఆర్థిక సహాయం లాంటి పథకాల గురించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న పలు సంక్షేమ పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మణిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, సిడిపిఒ రేవతి, విద్యుత్ శాఖా సబ్ ఇంజినీర్ మణిదీప్, ఐటిడిఎ డిఈ మధుకర్, ఏఈ ప్రసాద్, మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, ఓరుగంటి రమేష్ బాబు, భూ రెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తోట సత్యనారాయణ, ఆవుల రవి, తూము వీరరాఘవులు, తెల్లం వీరభద్రం,ఎండీ. షరీఫ్, బొబ్బల నగేష్, పార్టీ ముఖ్యకార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీవిద్య ప్లే కిడ్స్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు**

**ప్రభుత్వనిబంధనలు పాటించని శ్రీవిద్య ప్లే కిడ్స్ స్కూల్..**

**ఎంఈఓ కి మెమోరండం అందించిన మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి, పాల్ రాజ్**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు విరుద్ధంగా ఎవరికి ఇష్టం వచ్చిన రీతిగా వాళ్లు అధిక ఫీజు లను వసూలు చేస్తున్నారని పేద మధ్యతరగతి కుటుంబాలకు అధిక భారంగా మారుతుందని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎంఈఓ రమాదేవికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి శ్రీవిద్య ప్లే కిడ్స్ స్కూల్ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్లే గ్రౌండ్ కూడా లేదని ఎమర్జెన్సీ సంబంధిత అగ్నిమాప ఎక్విమెంట్స్ కూడా లేవని ఇంత నిర్లక్ష్యంగా ఏజెన్సీలో ప్రైవేట్ స్కూళ్ల నిర్వహణ ఏంటని ఆయన ప్రశ్నించారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ నిరుపేద పిల్లలకు 25% రాయితీ కల్పించాలని అది ప్రైవేట్ విద్యాసంస్థలు అమలు చేయకపోవడం చాలా దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఏజెన్సీ విద్యార్థులవిద్య పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఏజెన్సీ విద్యను మెరుగుపరచాలని ప్రవేట్ స్కూల్లో అధిక ఫీజుల దోపిడిని నియంత్రించాలని విద్యా శాఖకు సపరేట్గా ఒక మంత్రి నియమించి జరుగుతున్న అన్యాయం పట్ల స్పందించాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటువిద్యాసంస్థలు దోపిడిని అరికట్టాలని ఎస్సీ ఎస్టీ నిరుపేద విద్యార్థులకు రాయితీ కల్పించాలని ప్రైవేట్ విద్యాసంస్థల నిర్లక్ష్యాన్ని విడనాడాలని ఆయన తెలిపారు. సరైనటువంటి వసతులు లేకుండా అంగు ఆర్భాటాలతో ఆకట్టుకుని కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆయన వాపోయారు. ఈ విషయం పట్ల ఎంఈఓ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థల చే హర్ గర్ తిరంగా ర్యాలీ






**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల బాలికలు కొత్తగూడెం, పాల్వంచ విద్యార్థినిలు 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కళాశాల నుండి పాల్వంచ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వరకు 100 మీటర్ల పొడవు గల జాతీయ పతాకంతో 560 మంది విద్యార్థినిలు దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అలాగే స్వాతంత్రోద్యమంలో అమరులైన వీరులను స్మరించుకొని వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె. మానస ,వైస్ ప్రిన్సిపల్ఆర్. సంగీత, ఎన్ సిసి, ఎన్ ఎస్ఎస్, విభాగాధిపతులు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.
















## వజినేపల్లి రమణకు ఘన నివాళులు

### -వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం



**వైరా సూర్య మేజర్ న్యూస్:u**

వైరా ఐదో వార్డ్ కు చెందిన ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ మాజీ లయన్స్ క్లబ్ సభ్యులువ జినేపల్లి వెంకటర మణ ఆకస్మిక మృతి పట్ల వైరా లయన్స్ క్లబ్ సభ్యులు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు వైరా సొసైటీ అధ్యక్షులు బోర్ర రాజశేఖర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి ఘన నివాళులర్పించారు కుటుంబ సభ్యుల అనుమతితో వజి నే పల్లి వెంకటరమణ నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి అందించారు నివాళులర్పించిన వారిలో లయన్స్ సభ్యులు లగడపాటి ప్రభాకర్ రావు ఉంద్రు శ్యామ్ బాబు వై బుచ్చి రామారావు గద్దె నీరజ చెరుకూరి శ్రీనివాసరావు మాదినేని దుర్గాప్రసాద్ మాదినేని సునీత నల్లమోతు లక్ష్మీనారాయణ మిట్టపల్లి సత్యంబాబు కేవీ సుబ్బారావు కొల్లా రాంబాబు నాళ్ళ నాగేశ్వరరావు కాటేపల్లి రామకృష్ణ వజ్జినేపల్లి చక్రవర్తి పుప్పాల అనంతరామయ్య రంగా సత్యనారాయణ దొడ్డ సుధాకర్ వనమా చిన్ని మిట్టపల్లి నరసింహారావు రాయల జగదీష్ తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో రామచంద్రరావు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మరో రెండు రోజులు అత్యంత భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న తరుణంలో మండల పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి మండల ఎంపీడీవో రామచంద్రరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతేనే తప్ప ప్రయాణాలు చేయాలని, వాగులు వంకల్లో నీటి ప్రవాహాలు దాటవద్దని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు%ు% అప్రమత్తంగా ఉండాలని, సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు పనిచేయాలి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు పనిచేయాలని గత మూడు రోజులకు కురుస్తున్న అకాల వర్షాల వలన దెబ్బతిన్న పత్తి పంట నష్టం పై వెంటనే అధికారులు సర్వే చేయాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం పసుపులేటి నరేష్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మధిర నియోజకవర్గ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలోనే ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. వీటితోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కూడా పోరాటాల నిర్వహించాలన్నారు ఇందిరమ్మ ఇళ్ల విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ కు చెందిన వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం బాధాకరమన్నారు. అర్హులైన నిరుపేదలు ఎంతోమంది ఉన్నారని, వారిని విస్మరించి తమ ఇష్టానుసారంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం



బాధాకరమన్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాల వలన మధిర నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధానంగా పత్తి, ఇతర పంటలు దెబ్బతిన్నాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటల నష్టం పై వెంటనే సర్వే నిర్వహించాలని, దెబ్బతిన్న పంట రైతులకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పదవుల కోసం, పెట్టుబడుదారుల ప్రయో జనాల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ నాయకులు పసుపులేటి నరేష్, తుళ్లూరు రమేష్, బంధం శ్రీను, జొన్నలగడ్డ సునీత, కొమ్మినేని నాగేశ్వర రావు, తెల్లాకుల శ్రీనివాసరావు, చిట్టి మోదు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మహానుభావులు , త్యాగదనుల పోరాట ఫలితమే స్వాతంత్రం.

### - స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తీగల.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఎందరో మహానుభావులు , త్యాగదనులు పోరాట ఫలితమే స్వాతంత్రం అని సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు 79వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. బ్రిటిష్ వారి పరిపాలన నుంచి విముక్తి పొందడానికి నిర్వహించిన జాతీయ ఉద్యమంలో ఎందరో మహానుభావులు , త్యాగదనులు పోరాటాలు చేశారని గుర్తు చేశారు. దేశ విముక్తి కోసం చేసిన పోరాటం ప్రపంచంలోనే అపూర్వమైనదని , దీర్ఘకాలంగా సాగిన పోరాటంలో ఎంతోమంది స్ఫూర్తి ప్రదాతలు ఆసువులు బాసారని , వారి త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అని పేర్కొన్నారు. భారతదేశ సార్వ భౌమత్వనీ సమగ్రతను కాపాడుకోవడం మన బాధ్యతగా భావించాలని , స్వాతంత్రం కోసం పోరాడిన త్యాగదనులకు నివాళు లు అర్పిస్తూ గర్వంగా తివర్ణ పథకానికి సెల్యూట్ చేద్దామని పిలుపునిచ్చారు.

## చెస్ ఛాంపియన్ నార్లపాటి

**ఖమ్మం లీగల్ సూర్య మేజర్ న్యూస్:**



79వ స్వాత్రంత్ర దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం పోటీలలో ఛాంపియన్ గా ప్రముఖ న్యాయవాది నార్లపాటి అరుణ్ కుమార్ నిలిచారు. న్యాయవాద చెస్ క్రీడాకారులు 30 మంది చెస్ క్రీడాలో పాల్గొనగ తన మేధస్సు తో చదరంగం ఆట ఆడి తనదైన శైలిలో పావులు కదు పుతూ చెస్ అభిమానుల మనసులు చూరగొన్నాడు. ఈ చెస్ పోటీలకు ఇంద్రాచారి అద్దంకి ప్రవీణ్ లు నిర్వాహకులు గా వ్యవహారించారు. చెస్ ఛాంపియన్ ను బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు ప్రధాన కార్యదర్శి గద్దల దిలీప్ కుమార్ క్రీడాకార్యదర్శి కే వీ వీ లక్ష్మి సీనియర్ జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలియజేసారు. నేడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ద్వారా బహుమతి నార్లపాటి అందుకోనున్నారు.

# ఘనంగా ప్రెస్ క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారం

## -హాజరైన టియూడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ

## -జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం ప్రెస్‌క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారం, బాధ్యతల స్వీకరణ గురువారం ఘనంగా జరిగింది. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. దేవాలయం లాంటి ప్రెస్‌క్లబ్‌ను అందరికీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ చేపట్టబోయే కార్యకలాపాలకు యూనియన్ అండదండలు అందచేస్తుందన్నారు. ప్రెస్‌క్లబ్ సభ్యత్వం, భవిష్యత్ కార్యక్రమాల గురించి దిశానిర్దేశం చేశారు. టియూడబ్ల్యూజె(ఐజెయు) యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ కమిటీ ఆదర్శవంతంగా పని చేయాలన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భూపాల్, మహేందర్, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి సత్యనారాయణ, నగర కోశాధికారి ఏలూరి వేణుగోపాల్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్, జర్నలిస్టులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

**ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఇదే :**
ఉపాధ్యక్షులుగా మారబోయిన శ్రీనివాస్(ఖమ్మం టివి), మల్లిఖార్జున్(ఆంధ్రప్రభ), ఎనిగండ్ల శ్రీన్న(సూర్య), జి.రామారావు(ప్రెస్‌మీడియా),






శివాజీ(భద్రాద్రి న్యూస్) ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా జుజ్జూరి ఉపేందర్(సాక్షి), ఇంద్రసేన(ప్రజాపక్షం), గోసు నాగేశ్వరరావు (ఫాస్ట్ న్యూస్), బుర్రి శ్రీనివాసరావు(పయనీర్), బిజ్జాల భాస్కం(మనప్రజాప్రతినిధి) ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా నాగేశ్వరరావు(విజన్ ఆంధ్రా), టి.అశోక్(యువగళం), మందా వెంకటేశ్వర్లు(పోరాటగళం) ఎన్నికయ్యారు.

# ప్రశాంతమైన నగరంగా ఖమ్మం అభివృద్ధి ..

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

## -ఖమ్మం 36వ డివిజన్ లో స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రశాంతమైన నగరంగా ఖమ్మంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, ఖమ్మం 36వ డివిజన్ గాంధీ చౌక్ లో గురువారం 2 కోట్ల 25 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా బ్రతకాలని గాంధీ చౌక్ వ్యాపారస్తులు ఎన్నికల సమయంలో కోరుకున్నారని, ప్రస్తుతం ప్రశాంతమైన ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన తల్లి సోనియాగాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రైతుల శ్రేయస్సుకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రోడ్లు వెడల్పు చేసుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను పెంచి గ్రీనరీ పెంపుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. లిఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం నగరంలో అవసరమైన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్ల ఖమ్మం ఖిల్లాకు రోప్ వే మంజూరు అయ్యిందని, ఖానాపురం ఊర చెరువు నుంచి అల్లిపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు.ఖమ్మం నగర ప్రజలు ఆహ్లాదకరంగా





గడిపేందుకు వీలుగా వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 155 కోట్లతో మోడల్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజల అంగీకారంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని అన్నారు. రైతాంగం బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. నగర అభివృద్ధి ఆకాంక్షించే మంత్రి తుమ్మలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మేయర్ తెలిపారు. అనంతరం మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎస్సైకు ఆహ్వానం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల కేంద్రమైన బోనకల్ లోని స్థానిక షైన్ హై స్కూల్ లో శుక్రవారం జరిగే 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు బోనకల్ ఎస్ఐ పొదిల వెంకన్న ను ఆ పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా సతీమణి షిరీ పర్వత్, ప్రిన్సిపాల్ వై శ్వేత విద్యార్థులతో కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆహ్వానం అందించిన వారిలో 9వ తరగతి విద్యార్థులు రేగళ్ల క్రితికా రేణు, కనగాల కీర్తన శ్రీ, బోయిన రక్షిత తదితరులు వున్నారు.

# ఇంట్లో తులసి,వీధిలో వేప మొక్కను నాటండి: అన్నెం కోటిరెడ్డి



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
ఈ వర్షాకాల సిజన్ లో ప్రతిఒక్కరు ఒక్క మొక్క నాటాలనీ పర్యావరణ పరిరక్షకులు, ప్రముఖ సామాజిక వేత్త,లయన్ అన్నెం కోటిరెడ్డి 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా "నేటి దినపత్రిక సూర్య"తో మాట్లాడుతూ మనిషి పొద్దున్నే 8గంటలకు హల్పాహారం తీసుకుంటే శరీరం లో జీర్ణ ప్రక్రియ మొదలై శరీరానికి శక్తిని ఎలా అందిస్తుందో ఆ విధంగానే ఈరోజు మనము ఒక మొక్క నాటడం వలన భూమి లోపల వేర్లు చొచ్చుకొని పోయి మొక్క బలంగా ఆరోగ్యంగా ఏపుగా పెరుగుతుందని,దీని వలన వచ్చే ఎండాకాలములో మంచి ఆక్సిజన్ అందిస్తూ మనకు చల్లటి నీడను అందిస్తుందనీ అన్నారు.ప్రతి మనిషి ఇంటికో తులసి, వీదికో వేప మొక్క నాటి ఈ ప్రకృతి లో మనందరం భాగస్వాములు కావాలి అని ఆయన కోరారు.

# పైడిపల్లి రవి ఆధ్వర్యంలో రేణుకాచౌదరి జన్మదిన వేడుకలు

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
కేంద్ర మాజీ మంత్రి,రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి జన్మదిన వేడుకలను మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామపంచాయతీ లో బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పైడిపల్లి రవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఆడబిడ్డ,ఫైర్ బ్రాండ్ గా పేరెన్నికగన్న రేణుకాచౌదరి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఎంపీగా,మంత్రిగా ఆనాడు ఖమ్మం ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.నమ్ముకున్న కార్యకర్తలకు,నాయకులకు రేణుకాచౌదరి ఎప్పుడూ అండగానే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.



# మద్యం మత్తులో పరస్పర దాడులు ఏడుగురు అరెస్టు: టౌన్ ఏసీపీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మద్యం మత్తులో ఇరువర్గాలు రెచ్చిపోయి పరస్పర దాడులకు తెగబడిన ఘటనలో 11 మందిపై కేసులు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.బుధవారం రాత్రి ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురంలోమద్యం తాగిన మత్తులో రాకేష్ అనే వ్యక్తి రోడ్డుపై అడ్డంగా పడుకోవడంతో రాకేష్ భార్య దుర్గ భవానితో సమీపంలో దుకాణం నడుపుతున్న కవిత, వేణుగోపాల్ వరించడంతో మొదలైన గొడవ, పాత కక్షలు కూడా తోడు కావడం, కొంతమంది ఆకతాయిలు జత కావడంతో పరస్పరం దాడులు చేసుకున్నారు.ఈ నేపథ్యంలో ఆకతాయిల బ్యాచ్ పెట్రోల్ తెచ్చి షాపు ఎదుట వున్న వస్తువులపై పెట్రోల్ పోసి నిప్పు అంటించిగా పక్కన పార్క్ చేసిన స్కూటీ పాక్షికంగా తగలబడిందని తెలిపారు. దాడుల పాల్పడిన నేపథ్యంలో పరస్పరం ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోవడంతో ఇరువురిపై కేసులు నమోదు చేసి విచారణ అనంతరం ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామని అన్నారు. మరో ఇద్దరు హాస్పటల్ లో చికిత్స పొందుతూ న్నారని, ఇద్దరు పరారీ వున్నారని పేర్కొన్నారు.మాదక ద్రవ్యాలు ఏమైనా స్వీకరించారా? లేదా తెలుసుకునేందుకు గంజాయి కిట్ ద్వారా అందరికి మూత్ర పరీక్షలు నిర్వహించి,గంజాయి. మాదక ద్రవ్యాలు తీసుకోలేదని



నిర్ధారించారు. గంజాయి తీసుకునే వ్యక్తులకు 15 రోజుల వరకు మూత్ర పరీక్షలలో తెలుసుకునే అవకాశం వుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.రుదావత్ దుర్గా భవానీ ఫిర్యాదుతో A1 గోపాల్, A2 వేణు, A3 వినోద్, A4 లక్ష్మి, A5 కవిత. బానోత్ వేణు ఫిర్యాదు తో A1 రాకేష్, A2 శ్రీనాథ్, A3 మహేష్ A4 ఉమేష్, A5 వరుణ్ తేజ, A6 కార్తీక్ లపై కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా ఎలాంటి ఆధారాలు, నిర్ధారణ లేకుండా గంజాయి మత్తులో దాడులు చేశారని, సంభందిత పోలీస్ అధికారుల వివరణ లేకుండా పత్రికల్లో ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని సూచించారు.

# ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా పారదర్శకంగా 40 ఇండ్ల కేటాయింపు పూర్తి**
**-పింజర మడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
లబ్దిదారులకు ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి కామేపల్లి మండలం పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లో నిర్మించి చాలా రోజులుగా పెండింగ్ ఉన్న 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేయడం జరిగిందని అన్నారు. నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసిన ఇండ్ల పట్టాలను త్వరలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేస్తామని అన్నారు. పింజరమడుగు గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, ముచ్చర్ల గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్ధిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ సమావేశంలో కామేపల్లి తహసీల్దార్ సుధాకర్, పింజరమడుగు, ముచ్చర్ల డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలలో శస్త్ర చికిత్స

## - లైపోమా తొలగింపు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఒక మహిళకు శస్త్ర చికిత్స ద్వారా ఒక మహిళకు లైపోమా ( కొవ్వు గడ్డ) విజయవంతంగా తొలగించారు. పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన 40 సంవత్సరాల మహిళలకు వీపు మీద గడ్డతో కొంతకాలం నుండి బాధపడుతుంది. ఆమె ప్రభుత్వ ఆస్పత్రిలోని వైద్యులను సంప్రదించగా డాక్టర్ వరుణ్ కుమార్ గురువారం శస్త్ర చికిత్స చేసి వీపుపై ఉన్న గడ్డను తొలగించారు. డాక్టర్ వరుణ్ మాట్లాడుతూ... సాధారణంగా వయసు మీద పడే వారికి లైపోమా వస్తుంటాయని ఇవి చిన్న పరిమాణంలోనే ఉంటాయని తెలిపారు. వీటి వల్ల భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఇటువంటి కొవ్వు గడ్డలు క్యాన్సర్ గా రూపాంతరం చెందే అవకాశాలు లేవని తెలిపారు. శస్త్ర చికిత్స విజయవంతం చేసిన డాక్టర్ వరుణ్ కుమార్, ఆసుపత్రి సూపర్ డెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ లకు రోగి బంధువులు ధన్యవాదాలు తెలియజేశారు.

# సింగరేణి అధికారుల వేతనాల పి.ఆర్.పి లో జాప్యం తగదు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక జలగం వెంగళరావు ఉపరితల గని సింగరేణి అధికారులు నిరసన బాట పట్టారు. కొంతకాలంగా అధికారుల గృహాలకు ఉచిత కరెంట్ బిల్లులు, ఐ.ఐ.టి/ఐ.ఐ.ఎం ఫీజు రీయింబర్స్మెంట్ వర్తింపు, దీర్ఘకాలికంగా నిలిచిపోయిన ఉద్యోగస్తుల పదోన్నతులు సంస్థ ఇవ్వవలసిన పలు బకాయిలపై సింగరేణి అధికారుల సంఘం ఇచ్చిన పిలుపుమేరకునల్ల బ్యాడ్జీలు ధరించి మూడు రోజులుగా నిరసన బాట పట్టారు. సింగరేణి సంస్థ సత్వరమే తమ డిమాండ్లను పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండండిలి

## - ఎస్ ఐ నాగరాజు వెల్లడి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
రాబోయే రెండు మూడు రోజుల భారీ వర్ష సూచన దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కింది సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని కూసుమంచి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల భద్రత దృశ్య 24 గంటలు అధికారులు, మా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలను కోరారు ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొంగి పొర్లనున్న వాగులు, వంకలు వద్దకు వెళ్లవద్దని జలాశయాలు, చెరువులు, కుంటలు చూడడానికి వెళ్లకూడదని %-% ప్రమాదానికి గురయ్యే అవకాశముందని కావున అట్టి ప్రదేశాలకు ప్రజలు ఎవరు కూడా వెళ్లకూడదని వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పొలాల్లో పడిపోయిన విద్యుత్తు తీగలతో ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పురాతన కట్టడాలు లేదా పురాతనమైన గృహాలు పురాతనమైన గోడలు ఉన్నట్లయితే వర్షతాకిడికి నాని కింద పడే అవకాశాలు ఉన్నాయని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా వరద ఉధృతి తలెత్తిన సందర్భంలో మన పోలీసు సిబ్బంది, అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం లేకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ , వ్యవసాయం , గ్రామీణాభివృద్ధి , పశుసంవర్ధక , ప్రజా రవాణా, నీటిపారుదల వంటి అన్ని విభాగాలతో సరైన సమన్వయం వేసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.అత్యవసర సమయంలో డయల్ 100 ( లేదా ) పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్:091 87126 59133( లేదా ) సంబంధిత పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని ఎస్సై నాగరాజు తెలిపారు.

# చెట్లుకి రాఖీ కట్టిన మహిళలు

## - బహుమతిగా చీరలు అందించిన అటవీ అధికారులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
అడవిలోని చెట్లు తోబుట్టువులుగా అన్న తమ్ముడు గా భావించి అడవిలోని చెట్లు రక్షణగా నిలుస్తాయని తమను కాపాడుతాయని రక్షాబంధన్ రోజున (రాఖీ పౌర్ణమి )బ్రహ్మలకుంట గ్రామ మహిళలు అడవిలోని చెట్లకు రాఖీలు కట్టారు. పెనుబల్లి మండలం బ్రహ్మండకుంట అటవీ ప్రాంతంలోని ఏ కో టూరిజం గా అభివృద్ధి చేస్తున్న పులిగుండాల ప్రాజెక్టు ప్రదేశంలో చెట్లకు రాఖీలు కట్టిన మహిళలను అటవీశాఖ అధికారులు అభినందించి గౌరవించారు. అటవీ శాఖ అధికారులు ఎఫ్డిఓ మంజుల, ఎఫ్ ఆర్ వో ఉమా మహిళలకు చీరలను బహుమతులుగా అందజేశారు. ఇలాగే ప్రతి ఒక్కరు అడవిని ప్రేమిస్తూ అడవిని కాపాడుకుంటే అడవులు ప్రకృతి సమతుల్యాన్ని పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణాన్ని అందించిన వారం అవుతామని ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లు సురేష్, రామ్ సింగ్, ఎఫ్ బి ఓ లు నాగరాజు, భరత్ కుమార్, లావణ్య, వీరభద్రం అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రజానాట్య మండలి పాటల శిక్షణా

– సమాజాన్ని చైతన్యపరిచేది కళాకారులే –
ఏ.సాయిబాబు





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–
తెలంగాణ ప్రజానాట్య మండలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో గత 7రోజులుగా జరుగుతున్న అభ్యుదయ, చైతన్య గీతాల శిక్షణా శిబిరము స్థానిక సి.ఆర్ భవన్ లో గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభకు సి.పి.ఐ. పార్టీ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు వేముల కొండలరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు శనిగరపు శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ ప్రజల్ని ఆలోచింపచేసేది పోరాటం వైపు నడిపేది కళాకారుల ఆట పాటలేనని అన్నారు. తెలంగాణ సాధనలో కాజాకారులు దూం ధాం వంటి పాటలు, నృత్యాలు, గద్దర్ పాటలు సామాన్య ప్రజల్ని సైతం ఉద్యమం వైపు గొడిపించే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రధానంగా కారణమైనాయన్నారు. ప్రజల్లోని మూఢ విశ్వాసాలు పోగొట్టి సమాజాన్ని ముందుకు నడిపించటంలో కళాకారుల పాత్ర మరువ లేనిదని కొనియాడారు. "కళ కళ కోసం కాదు – ప్రజల కోసమే" అనే నినాదంతో ముందుకు పోతున్న ప్రజానాట్యమండలి కాళకారులందరికి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా నాట్య మండలి కార్యదర్శి కాటూరి రాము, పెద్దమ్మగుడి ట్రస్ట్ బోర్డు సభ్యులు సి. హెచ్.శేఖరబాబు, కళాకారులు, నిమ్మల రాంబాబు, కె. కృష్ణ, మెదిని లక్ష్మి, కనకం కొమరయ్య, దాట్ల లక్ష్మి, స్వరూప, సత్యశ్రీను, రామారావు, రామాచారి, అల్లి వెంకటేశ్వర్లు, తదితరులు" పాల్గొన్నారు. సినియర్ కళాకారుడు కె.రాందాస్ పాట శిక్షణను ఇచ్చారు.

# జనంపై ఎగబడుతున్న శునకాలు

–భయభ్రాంతులకు గురవుతున్న గ్రామవాసులు
–సునకాల కట్టడి ఎప్పుడు..??? ...





అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)–
గ్రామాల్లో వీధి కుక్కల సంచారం విపరీతంగా పెరిగిపోయి గర్జిస్తు న్నాయి. ఒంటరిగా వెళుతున్న మహిళలు, చిన్నారులపై ఎగబడుతూ గాయాల పాలు చేస్తున్నాయి. సునకాలు సృష్టిస్తున్న దాష్టికాలతో మండల ప్రజలు ప్రశాంతత కోల్పోయి పరేషాన్ లో పడుతున్నారు.. –భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు – రెచ్చిపోతున్న శునకాలు – గ్రామ సింహాలుగా పిలవబడే శునకాలు ఇప్పుడు రెచ్చిపోతున్నాయి. రోడ్లపై పడివేస్తున్న చికెన్, మటన్, చేపల వ్యర్థాలను తిని జనం పై పడి పీక్కుతింటున్నాయి. కర్రలతో కొట్టిన వదలకుండా గాయపరుస్తున్నాయి. ఒకప్పుడు గ్రామా నికి రక్షణగా ఉండే సునకాలు రెచ్చిపోతూ జనానికి గాయపరచ౼డంతో జనం ప్రశాంతత కోల్పోయి పరేషాన్ అవుతున్నారు. సాయంత్రం ఏడు అయితే చాలు ద్విచక్ర వాహనాల వెంటపడుతూ వాహనదారులను గాయపరుస్తూ ప్రమాదాలకు గురిచేస్తున్నాయి. మార్నింగ్ వాక్ వెళ్లే వారిని కూడా గాయపరుస్తున్నాయని, రోడ్డుపైకి వెళ్లాలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురవుతు న్నారు. –



సునకం దాడి– చిన్నారుడికి గా యాలు :– మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పక్కన ఇంటి ముందు ఆడుకుంటున్న ఐదు సంవత్సరాల చిన్నారి లాకావత్ హర్ష రామ్ నాయక్ ను గురువారం ఉదయం వీధి కుక్క విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచింది. హుటాహుటినా తల్లిదండ్రులు చిన్నారిని కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యం చేయించారు. గతంలో గ్రామంలో చాలామందిని వీధి కుక్కలు దాడి చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాలో వీధి కుక్కల బెడదను తగ్గించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నూతన విద్యుత్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..



దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్ )–
మండల పరిధిలోని ఎర్రగుంపు గ్రామ సమీపంలో నూతనంగా మంజూరైన విద్యుత్ లైన్ పనులకు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట ఏడిఈ బి వెంకట రత్నం ఎమ్మెల్యే జారేకు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. విద్యుత్ లైన్ శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏఈ సాయికిరణ్, సబ్ ఇంజనీర్ వెంకట్, కాంగ్రెస్ పార్టీ ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న అధికారులు



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)–
కొత్తగూడెం పట్టణం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్లో జిల్లా రవాణా శాఖ అధికారులు వన్ టౌన్ పోలీసులు సంయుక్త తనిఖీలు నిర్వహించారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్లో జిల్లా ఇన్చార్జి రవాణా శాఖ అధికారి ఆర్టి ఓ వెంకటరమణ, వన్టౌన్ సిఐ ఎం కరుణాకర్ లు పలు వాహనాలను తనిఖీ చేసి వాహనాలు దారులకు లైసెన్సులు వాహనాలకు ఫిట్నెస్ కాగితాలు అన్ని అనుమతి పత్రాలు ఉన్నాయా లేదా అని తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి పత్రాలు లేని వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీవో ఇంచార్జ్ వి. వెంకటరమణ, సిఐ కరుణాకర్ లు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా వాహనాలకు అన్ని రకాల అనుమతి పత్రాలు కలిగి ఉండాలని అన్నారు హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ విజయతో పాటు పోలీసు,ఆర్టీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయిరాం హాస్పిటల్ లో అత్యాధునిక డయాలసిస్

–సైటో సార్బ్ ( ప్రత్యేక రక్త శుద్ధి) డయాలసిస్ చికిత్స ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగిని కాపాడారు
–అత్యాధునికమైన పరికరాలతో నాణ్యమైన వైద్యం, తక్కువ ఖర్చుతో అందించడమే సాయిరాం హాస్పిటల్ ధ్యేయం – డాక్టర్ జంగాల సునీల్ కుమార్











ఖమ్మం వైద్య విభాగం సూర్య:
ఖమ్మం నగరం లోని సాయిరాం హాస్పిటల్ లో తొలిసారిగా అత్యాధునిక సైటో సార్బ్ హీమో అబ్జార్షన్ డయాలసిస్ అనగా( రక్తంలో ఉన్న హానికరమైన పదార్థాలు (ప్రత్యేకంగా సైటోకైన్లు, టాక్సిన్లు) తొలగించడానికి ఉపయోగించే ప్రత్యేక పరికరం/ఫిల్టర్) వివరాల్లోకెళితే 46 సంవత్సరాల పురుష రోగి కొంతకాలంగా ఎక్యూట్ ప్యాంక్రియేటిస్, అధిక క్రియాటిన్ మరియు మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ సమస్యతో బాధపడుతున్న సందర్భంలో అతను మూడు రోజుల పాటు వెంటిలేటర్ పై కూడా ఉంచడం జరిగింది ఈ సందర్భంగా సాయిరాం హాస్పిటల్ లో అత్యాధునికమైన పరికరాలైనటువంటి సైటో సార్బ్ హీమో అబ్జార్షన్ డయాలసిస్ తో, నెఫ్రాలజీ డాక్టర్ విజేష్ వర్మ మరియు క్రిటికల్ కేర్ డాక్టర్ నాగార్జున చికిత్స అందించడంతో వెంటిలేటర్ పై ప్రాణాపాయ స్థితి నుండి అంచనాలకు మించి వేగంగా వెంటిలేటర్ ని విడిచి తక్కువ సమయంలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకొని డిశ్చార్జ్ అయ్యారుఈ సందర్భంగా డాక్టర్ జంగాల సునీల్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని సాయిరాం హాస్పిటల్ లో ప్రజలకు అందుబాటులో అత్యాధునికమైన సైటో సార్బ్ హీమో అబ్జార్షన్ డయాలసిస్ అనగా సాధారణ డయాలసిస్ (మూత్రపిండాల వైఫల్యం సమయంలో చేసే రక్త శుద్ధి)తో పోలిస్తే, ఇది ప్రత్యేకంగా రక్తంలో ఉన్న అతిగా పెరిగిన రోగనిరోధక ప్రతిస్పందన (ఉదా: సైటోకైన్ స్టోర్మ్) తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ 46 ఏళ్ల పురుష రోగి వెంటిలేటర్ పైనుంచి వేగంగా తిరిగి నార్మల్ స్థితికి చేరుకొని ఎంతో ఉపయోగపడిందని కొనియాడారు, అంతేకాకుండా నెఫ్రాలజీ డాక్టర్ విజేష్ వర్మ మరియు క్రిటికల్ కేర్ డాక్టర్ నాగార్జున ను మరియు నర్సింగ్ స్టాఫ్ ను ఆనందిస్తూ సాయిరాం హాస్పిటల్ లో అన్నివేళలా డాక్టర్స్ మరియు క్వాలిఫైడ్ నర్సింగ్ స్టాఫ్ తో 24 గంటలు అందుబాటులో ఉంటూ రోగులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన మెరుగైన వైద్యం అందించడంలో మా వంతు కృషి చేస్తున్నామని ఈ అవకాశాన్ని మన ఖమ్మం జిల్లా వాసులు ఉపయోగించాలని కోరారు

# సిపిఐ పార్టీ కి విజయాలను అందించడమే అమరులకు ఇచ్చే గౌరవం





**-బండారు.పుల్లయ్య సంతాప సభలో బాగం**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

సిపిఐ పార్టీ సన్నగిల్లింది అనే వారికి కనువిప్పుగా జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ సత్తాచూపించి విజయాలు సాధిస్తేనే అమరుల ఆశయాల సాధించినవారం అవుతామని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతురావు అభిప్రాయం వ్యక్తం చేశారు. కొనిజర్ల గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు గోపవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షులు బండారు పుల్లయ్య దశధిన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.హజరైన ఆపార్టీ నాయకులు పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సంతాప సభను స్వర్ణ రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసారు.ఈ సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం పుల్లయ్య చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.పార్టీ కార్యక్రమాలు అంటే వెంటనే స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటంలో పాల్గొనేవారని గుర్తు చేశారు.దేశంలోనైన రాష్ట్రంలో నైన పేద ప్రజల,రైతుల సమస్యల పరిష్కారం కోసం స్పందించేది కమ్యూనిస్టు పార్టీ లేనని భవిష్యత్తులో ప్రజల అవసరాలకు తగ్గ ఉద్యమాల నిర్వర్తిస్తామనీ ఆయన అన్నారు.స్థానిక పోరులో బలంగా పనిచేసి విజయాలు సాధించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ సంతాప సభ సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు దొండపాటి రమేష్ తాటి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి గడల భాస్కర్ మండల రైతు సంఘం కార్యదర్శి తండు సోమయ్య నాయకులు బోడపోతుల లక్ష్మయ్య పివి రావు వెంకటేశ్వర్లు గడల శ్రీను కట్ల సత్యం గొడ్డుగొర్ల శ్రీను,చింతల ఆదినారాయణ అడపా బాబు బండారు మల్లికార్జున్ రాంబాబు వెంకటకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.పుల్లయ్య చిత్రపటానికి కురుమ సంఘం నాయకులు నివాళి...గురువారం నిర్వహించిన బండారు పుల్లయ్య దశదిన కార్యక్రమానికి జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం మల్లేశం,గొర్రెల కాపర్లు సహకార సంఘం మాజీ కార్యదర్శి గూదే భద్రయ్య ,పగడాల.మధు హాజరై కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపం తెలిపారు.పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో సంఘం నాయకులు మాయర గంగయ్య, తద్దె ఆగమయ్య, గూదే మల్లయ్య,విద్యాకమిటి చైర్మన్ నర్రి మారయ్య, భారత్ రాంబాబు,బండారు రాంబాబు,ఎర్ర కృష్ణ,కవిడ మురలీకృష్ణ,గూదే ముత్తయ్య,మాయర కృష్ణయ్య,బండారు హనుమంతు,ఎర్ర శ్రీను, సత్యనారాయణ,బాలకృష్ణ ,ఆదిరెడ్డి,రామలాష్మన్,దేవర వెంకన్న, బన్నె నరసింహారావు,ఆచన నాగేశ్వరావు,ఎర్ర బస్వయ,రామారావు తదితరులు నివాళులు అర్పించారు.

## న్యాయవ్యవస్థపై టీజేఎస్ కు సంపూర్ణ విశ్వాసం ఉంది

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



భారత సుప్రీంకోర్ట్ ధర్మాసనం బుధవారం తెలంగాణ రాష్ట్రంలోని ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్ ల నియామకంపై ఇచ్చిన తీర్పు పట్ల న్యాయ వ్యవస్థపై తెలంగాణ జన సమితికి సంపూర్ణ విశ్వాసం ఉందని టీజేఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు బీరెల్లి వాసు లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన బోనకల్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రొఫెసర్ కోదండరాం మూడు కోట్ల మంది ప్రజల పక్షాన ఉద్యమించాడన్నారు. అనేకసార్లు ప్రత్యేక తెలంగాణ కోసం అరెస్టులు అయ్యారన్నారు. అనేకమంది ఉద్యమకారుల పక్షాన అండగా నిలిచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారన్నారు. అమీర్ అలీ ఖాన్ పాత్రికేయుడుగా తెలంగాణ ఉద్యమంలో అనేక కార్యక్రమాలలో పాలుపంచుకొని తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో కృషి చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వారు చేసిన కృషిని గుర్తించి తెలంగాణ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మండల తీర్మానం ద్వారా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించి రాజ్ భవన్ కు సిఫార్సు చేయగా గవర్నర్ ఆమోదం మేరకు ఎమ్మెల్సీలుగా పదవులు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు ఎమ్మెల్సీలను నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేయడం బాధాకరమన్నారు. తదుపరి వచ్చేనెల 17న తుది తీర్పుకు తమ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు.

## పదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం వ్యక్తం చేసిన

**-సొసైటీ చైర్మన్ డాక్టర్ నాగుబండి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గం పదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు ప్రకటించారు. మండల కేంద్రంలో గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పీఏసీఎస్ పదవీ కాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలిపారు.అందుకు కృషి చేసిన డిప్యూటీ సీఎకం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు మరి కొంత కాలం సేవ చేసే అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సొసైటీ చైర్మన్ లు కోటి సైదారెడ్డి,తన్నీరు కృష్ణమూర్తి,గూడవల్లి రాంబ్రహ్మం,తన్నీరు సత్యనారాయణ లు ఉన్నారు.

## యాదవ రెజిమెంట్ కలశ యాత్రకు ఘన స్వాగతం పలికిన మల్లి బాబు యాదవ్

**-స్వాగత కార్యక్రమంలో , చిలకల వెంకట నరసయ్య, నాగ సీతారాములు, కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, కో కన్వీనర్ కిరణ్ కుమార్.**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని,యాదవులకు, జనాభా పరంగా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు సమస్యలపై పోరాడాలని యాదవులను ఉద్దేశించి అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకలమల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, ప్రోగ్రాం కన్వీనర్ సి కిరణ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో బీహార్ లోని పాట్నా నుండి చేపట్టిన యాదవ రెజిమెంట్ కలశ యాత్ర కు కామేపల్లి మండలం పండితాపురం గ్రామం వద్ద అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున మేళతాళాలతో, యాదవ సాంప్రదాయ మైన గంగిరెద్దులాట, కోలాట నృత్యం, పొడ పత్రపు బేరి నాదాలతో, వందలాదిమందితో భారీ ఎత్తున ఊరేగింపు ర్యాలీతో ఘనంగా స్వాగతం నిర్వహించారు. పండితాపురం నుండి ఇల్లందు మెయిన్ రోడ్ లోనే కొత్త లింగాల కోట మైసమ్మ గుడి వద్దకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమం నిర్వహించి, తగాంతరం మహబూబాద్ జిల్లా సరిహద్దు డోర్నకల్ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో మల్లి బాబు యాదవ్,కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ తో పాటు కోలాటం లో పాల్గొని నృత్యం చేసి యాదవులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 1962లో జరిగిన భారత్ చైనా యుద్ధంలో యాదవ రెజిమెంట్ కు సంబంధించి 114 మంది యాదవ సైనికులు వీర మరణం చెందారని, అమరులైన వారి త్యాగాలను స్మరించి, గౌరవించకపోగా యాదవ రెజిమెంట్ ను రద్దు చేయడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని, ఆర్థికంగా చాలా వెనకబడి ఉన్న యాదవ కులాన్ని బిసి డి నుండి బిసి ఎ గా మార్చాలని, బీసీ కులాల్లో అత్యధికంగా ఉన్న యాదవులకు చట్టసభలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిలకల వెంకట నరసయ్య,టిపిసిసి కార్యదర్శి, నాగ సీతారాములు యాదవ్, జక్కుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి పోలేబోయిన శ్రీహరి రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యత తో మన డిమాండ్లు సాధించుకోవచ్చని, ఉత్తర భారత దేశంలో ఇతర బీసీ కులాలను కలుపుకొని యాదవులు రాజ్యాధికారాన్ని శాసిస్తున్నారని, అగ్రకులాల రాజకీయ చదరంగంలో, పావులుగా మారవద్దని, బీసీలలో అధిక సంఖ్య బలం ఉన్న మనమే శాసించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ్ విజన్ నిర్వాహకులు రాజశేఖర్ యాదవ్ నక్క మహేష్ యాదవ్జోన బోయిన పాపయ్య, మంద నాగేశ్వరరావు, దొంతబోయిన ఉపేందర్, అంగడాల నరసింహారావు, కాకన బోయిన నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, కనక బండి విజయలక్ష్మి, మేకల నాగేశ్వరరావు, రాయల వీరన్న, అడ్డగోడ ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు, దేగల ఉపేందర్, తెల్లబోయిన రమణ, సత్తి వీరబాబు, జక్కుల బ్రహ్మయ్య మేకల అశోక్ గడ్డం శ్రీను, మేకల మల్లికార్జునరావు, బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు కేతబోయిన రాంబాబు, కానబోయిన బిక్షం చిన్నబోయిన వీరబాబు సత్తి చిట్టిబాబు, పాటిబండ్ల ప్రసాదు, శీలం పుల్లయ్య మేకల లక్ష్మీనారాయణ, బండి ఎల్లయ్య చల్ల మల్లయ్య సోమనబోయిన మల్లికార్జునరావు, చింతల వెంకయ్య అరవ లాల్ కృష్ణ, మరియు తదితర యాదవులు, ఇతర బీసీ ఎస్సీ ఎస్టీ కులాల వారు వందలాదిమందిగా భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మొక్కలు నాటటమే కాదు...వాటికి సంరక్షిచాలి

**-ఎంపీడీఓ.యం.యర్రయ్య**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్-మొక్కలను నాటటమే కాకుండా వాటిని సంరక్షించాలని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండలం లోని సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులను గురువారం పరిశీలించారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్ని పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా మొక్కలు నాటే విధంగా కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా ప్రతీ పంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు.నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ప్రతీ పంచాయతీ పచ్చటి తోరణాలు మాదిరిగానే రహదారికి ఇరువైపులా మొక్కలు నాటాలని సూచించారు.నర్సరీలో మొక్కలు సంరక్షణ బాధ్యత గా తీసుకోవాలని అన్నారు.ప్రతీ మొక్క కు -లెక్క ఖచ్చితంగా ఉండాలని సూచించారు. జిల్లాలో మండలం ఆదర్శంగా ఉండేలా మొక్కల పెంపకం చేపటాలని సూచించారు. ప్రతీ పంచాయతీకి ఇచ్చిన లక్ష్యమును నెరవేర్చాలని సూచించారు. నేలకొండపల్లి మండలంకు ఇచ్చిన టార్గెట్లు 70 వేల మొక్కలను నాటాలని సూచించారు. వాటిలో పదిహేను వేల అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు, 7100 మొక్కలు రిప్లే సిమెంట్ మొక్కలను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శివ, ఈ సి ఎస్ ఈపిఓ ఆర్. సునీత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఈసీ శేషగిరిరావు,టెక్నికల్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 15 ఆగష్టు 2025

# శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజకీయ చైతన్య సమావేశం

**-ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్రమాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ శాలివాహన వెల్ఫేర్ సొసైటీ ఆద్వర్యంలో ఏసి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రాజకీయ చైతన్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ డి.జీ.పి జుజ్జవరపు పూర్ణ చందర్ రావు హాజరయ్యారు. కుమ్మరి కుల బంధువులు రిసీవ్ చేసుకుని వారితో మమేకమైన తీరుని కుల బంధువుల మధ్య ఆత్మీయత పంచుకున్నందుకు వారు సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 16 సార్లు ఎన్నిక నిర్వహించిన ఎమ్మెల్యేల కోటాలో జరిగిన వాస్తవ పరిస్థితులను సభలో వచ్చిన వారందరికీ కూలంకుషంగా విశదీకరించారు. కుమ్మరి కులంలో పుట్టి 1.04 జనాభా శాతం ప్రకారం ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కూడా అసెంబ్లీకి అడుగుపెట్టకపోవడం గురించి పూర్తిగా వివరించి రాజకీయంగా ఏ విధంగా ఎదగాలి అని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన బీసీ టైమ్స్ లీడర్ సంఘపు సూర్యారావు మాట్లాడుతూ సంఘంలో విద్య అనేది చాలా ముఖ్యమని విద్యతోటి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్ని విధాలుగా ఆలోచిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మట్టి మనుషులు పత్రిక ఎడిటర్ మాట్లాడుతూ కుల సంఘ అభివృద్ధికి ఏ విధంగా పాటుపడాలి కులమంటే మట్టి కాదోయ్ కులం అంటే మనుషులోయ్ కులం రాజకీయంగా ఎదగాలంటే ఏ విధంగా చేయాలనేది పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కుమ్మరి కులంలో పుట్టిన ప్రతి ఒక్కరూ విద్య పరంగా ఎదగాలని ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఐఐఎం చదువుకునే కుమ్మరి కులస్తుల విద్యార్థిని విద్యార్థులకు ఏ ఆర్థిక సహాయం కావాలన్నా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చేయూతనిస్తుందని తెలియజేశారు. దరిపల్లి విద్యాసంస్థల్లో ఉచిత విద్యాబోధన భోజనవసతి సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ సభను ఉద్దేశించి మాట్లాడుతూ అందరి సలహాలు సూచనలు తోటి సొసైటీని బలోపితం చేసి ముందుకు తీసుకుని వెళ్తానని తెలిపారు. శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరికి కూడా విద్యాబుద్ధులు నేర్పించాలని తద్వారా కుమ్మర కుల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ మరియు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ సభ్యులను తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు ప్రత్యేకంగా పేరుపేరునా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్, శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ, కొత్తగూడెం జిల్లా నాయకులు బాడిశ శంకర్రావు మల్లెల రామనాథం అడ్వకేట్ ఓరుగంటి శేషగిరిరావు, అడ్వకేట్ మామిడి హనుమంతరావు, ఖమ్మం జిల్లా నాయకులు శనిగరం ఉపేందర్ శనిగారపు సత్యనారాయణ , శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ కార్యవర్గ సభ్యులు కార్యదర్శి విలాసాగారపు ప్రసాద్ ట్రెజరర్ కొలిచలం చిరంజీవి, రాచర్ల రాజు, అలాగే శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి మొగలిచెర్ల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి దరిపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి గుమ్మడేల్లి సైదారావు, సమన్వయకర్త సర్వయ్య, గౌరవ సలహాదారులు పోలూరి పరశురాములు, పోరల్ల కృష్ణ అధిక సంఖ్యలో కుమ్మరి కుల బంధువులు పాల్గొని సభను విజయవంతం చేశారు. అనంతరం ఇటీవలే అనారోగ్యానికి గురైన వనజీవి జానమ్మ ని తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లి బోనాలు





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకుంటున్న శ్రావణమాసం బోనాల పండగను గురువారం నాయుడుపేట సుతారి బజార్ కాలనీ వాసులందరూ వెంకీ స్వామి చౌదరి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ తల్లికి ఎంతో ఇష్టమైన నైవేద్యాన్ని మట్టి కుండలలో వండుకొని తలపై పెట్టుకుని శివశక్తిల నృత్యాలతో అత్యంత వైభవంగా డిజె సౌండ్ తో , డప్పు వాయిద్యా లతో , కన్నుల పండుగా ఊరేగింపుగా వెల్లి బెస్ట్ కాలనీలో ముత్యాలమ్మ దేవాలయంలో ఉన్న అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పిల్లాపాపలతో పాడి పంటలతో, సిరి సంపదలతో ఉండాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో నవీన్ , మంగయ్య , జయమ్మ , సతీష్ , రజినీ , నిత్య , అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మూడవ పట్టణ కమిటీ అధ్యక్షురాలు దార్ల మల్లీశ్వరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):** భారతీయ జనతా పార్టీ మూడవ పట్టణ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి దార్ల మల్లీశ్వరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో బోసు బొమ్మ సెంటర్ వద్ద తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పిట్టల వెంకట నరసయ్య , జిల్లా కోశాధికారి డోకుపర్తి రవీంద్ర కుమార్ , మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీవంతి పమ్మి అనిత , ప్రధాన కార్యదర్శి కొంక్కిమాళ్ళ ముత్యమ్ జయ రావు , ఉపాధ్యక్షులు గోనెల శివప్రసాద్ , శీలం శ్రీకాంత్ , వేముల వెంకటేష్ , కాలేరు సతీష్ , శ్రీమతి వెంకట రమణ పాల్గొన్నారు .

## ఉద్యమ యోధుడు జడల వెంకటేశ్వర్లు మృతి పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లా వైరా అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కారేపల్లి మండల నివాసి జడల వెంకటేశ్వర్లు గారి అకాల మరణం పట్ల మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం ఖమ్మం కార్పొరేషన్ లో ఉద్యమకారులతో కలిసి డోకుపర్తి సుబ్బారావు ఇంటి వద్ద కలసినప్పుడు ఎంతో ఉత్సాహంగా మాట్లాడిన జడల వెంకటేశ్వర్లు ఇప్పుడు మన మధ్య లేరు అనే విషయం నమ్మలేకపోతున్నా అని నామ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయనతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం, కారేపల్లి మండల అభివృద్ధికి చేసిన కృషి ఎప్పటికీ స్మరణీయమని కొనియాడారు. తాను పదిహేను, పదిహేడవ లోక్‌సభల్లో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఎప్పుడైనా మండల సమస్యలు వచ్చినప్పుడు తనతో చర్చించి, పరిష్కారానికి కృషి చేసేవారని గుర్తుచేశారు. జడల వెంకటేశ్వర్లు గారి మరణం బీఆర్ఎస్ పార్టీకి, అలాగే వైరా నియోజకవర్గానికి తీరని లోటు అని నామ అన్నారు. వారం రోజుల వ్యవధిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇద్దరు ఉద్యమకారులు అకాల మరణం చెందడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జడల కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, నామ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## నారాయణ స్కూల్ లో కృష్ణ జన్మాష్టమి ఘనంగా







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నారాయణ స్కూల్ లో కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో , ఆహ్లాదభరితంగా నిర్వహించారు . వివిధ తరగతుల విద్యార్థులు శ్రీకృష్ణుడు , రాధ , గోపికల వేషధారణతో కార్యక్రమం రంగుల హరివిలాసంగా మారింది . భజనలతో ప్రారంభమైన వేడుకల్లో విద్యార్థులు మఖన్ చోర్ , రాసలీల వంటి శ్రీకృష్ణుని బాల్య ఘట్టాలను నృత్య నాటికల రూపంలో ఆవిష్కరించారు . ప్రధాన ఆకర్షణగా నిలిచింది ఉరియడీ (దహీ హండి) పోటీ , ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మిఠాయిలతో నిండిన కుండను పగలగొట్టారు . ఈ కార్యక్రమానికి ఏజీఎం రామ్‌కీ ప్రధాన అతిథిగా హాజరయ్యారు . ప్రత్యేక అతిథులుగా ఆర్ ఐ క్రాంతి, కోఆర్డినేటర్స్ ప్రవీణ్ , వినోద , నీలిమ పాల్గొన్నారు . అలాగే ఏ ఓ నరసింహరావు , వైస్ ప్రిన్సిపల్స్ రామ్య , సంధ్య హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు . ప్రిన్సిపాల్ నల్లపాటి రేఖ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం మనకు ప్రేమ , ధర్మం , ఐక్యత అనే విలువలను నేర్పుతుందని వివరించారు . విద్యార్థుల ప్రతిభను అభినందించి , ఈ వేడుక విజయవంతం కావడానికి శ్రమించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు . వేడుకల అనంతరం ప్రసాదం పంపిణీ జరిపి , పాఠశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది .

## NST రోడ్ నిర్వాసితులకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలి - వై విక్రమ్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ప్రధాన రహదారిపై గత 40 సంవత్సరాలుగా వున్న షాప్ లను తొలగించడానికి ముందు వారికి ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని CPMపార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. ఈ మేరకుCPM రోడ్ నిర్వాసితులు CPMపార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ మేనేజర్ కిషోర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోజు రోజుకు విస్తరణ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ బాగా పెరిగింది అని, వాహనాలు పెరుగుతున్న ఈ సమయంలో రహదారులు విస్తరణ అవసరం కూడా వుంది అని, అలాగే రోడ్లు విస్తరణ జరిగే ప్రాంతాల్లో గత కొన్ని సంవత్సరాలుగా అప్పటి వరకూ వున్న భూ నిర్వాసితులకు కూడా ప్రభుత్వం తగిన నష్టపరిహారం తో పాటు, వారికి స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ టు సరితా క్లీనిక్ సెంటర్ రోడ్ పక్కన గత 40 సంవత్సరాలుగా వివిధ చిన్న చిన్న షాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు అని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి విష్ణు, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు వీరభద్రం, %ాఖ% హుస్సేన్, సుభాష్, మల్లికార్జున్ రెడ్డి, శివా తదితరులు పాల్గొన్నారు

# పేదల సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి,- ఇందిరమ్మ ఇంటి దర్వాజా ప్రతిష్టాపన కార్యక్రమంలో ఏఎంసీ నీరజా ప్రభాకర్ చౌదరి, - శాంతినగర్ లో ఇందిరమ్మ ఇళ్ళ బేస్మెంట్ పూర్తి.**

**- బేస్మెంట్ బిల్లులు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆలస్యం అవుతున్నాయని తెలిపిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శ్రీనివాసరావు,- అప్పో, సప్పో ఇందిరమ్మ ఇల్లు మొదలుపెట్టిన లబ్ధిదారులు.**

**- ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల మోము లో ఆనందాలు..**

**- గత నాయకులు మాలో ఏ ఒక్కరిని పట్టించుకోలేదు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు..**

**-మేమంతా ఎమ్మెల్యే అమ్మ వెంటే అంటున్న శాంతినగర్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు.**





**కల్లూరు ఆగస్ట్14(సూర్య న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న 6 గ్యారంటీ పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళు పథకం నిరుపేదలైన పేద ప్రజలకు సొంత ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకునే భాగ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం, రేవంత్ రెడ్డి సర్కార్ 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందిస్తూ పేదల ఇంటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. అందులో భాగంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో శాంతినగర్ నందు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఖమ్మంపాటి దేవిక, నాగరాజుల ఇంటి దర్వాజా ప్రతిష్టా కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి దంపతులు హాజరయ్యారు. దర్వాజా ప్రతిష్ట కార్యక్రమాన్ని పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రతిష్టించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% కేవలం పేదల ప్రభుత్వం అని, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో భాగంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందు చూపుతో అమలుపరుస్తున్న ఇందిరమ్మ ఇంటి మొదటి దఫా ఇంటి నిర్మాణాలు బేస్మెంట్ స్థాయిలో పూర్తయినాయి. అందులో భాగంగా శాంతినగర్ లో ఇందిరమ్మ ఇంటి దర్వాజా ప్రతిష్టాపన కార్యక్రమం చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, ఇలాంటి పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇవ్వడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి ఆద్యం పోసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏ ఒక్కరూ మర్చిపోకూడదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే ,రానున్నారోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. స్థానిక అధికారులతో చర్చించి ఇందిరమ్మ ఇంటి బిల్లుల సమస్యను సకాలంలో పరిష్కరిస్తామనిహామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ రాకతో దేవికా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేశ్వర్లు, శాంతినగర్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు ఖమ్మంపాటి వీరయ్య, పాస్టర్ గుర్రాల సత్యానందం, గౌడిపేరు జీవన్, నాయకులు ఉస్మాన్, తురాబలి, దామాల సురేష్, కోట శ్రీను, నడ్డి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి దేవదాసు, నన్నేపోగు బాబు, ఖమ్మంపాటి అప్పారావు, స్థానిక మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ప్రభుత్వ పాఠశాలలు నడపాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-వారం రోజులలో రెండవ జత ఏకరూప దుస్తుల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలి, -పాఠశాలలకు విద్యార్థుల హాజరు 90 శాతంకు పైగా ఉండాలి, -యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ వివరాలు 10 రోజులలో అప్ డేట్ చేయాలి, -ప్రణాళికాబద్ధంగా పీఎం శ్రీ నిధులు సద్వినియోగం చేసుకోవాలి, -ప్రతి నెలా 4వ శనివారం బ్యాగ్ లెస్ డే నిర్వహించాలి, -విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ప్రభుత్వ పాఠశాలలు నడపాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి గురువారం విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. యూ.డి.ఐ.ఎస్.ఈ. వివరాల నమోదు, ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, అపార్ రిజిస్ట్రేషన్, మధ్యాహ్న భోజనం, బ్యాగ్ లెస్ డే నిర్వహణ, కేజీబీవి, పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ గైడ్ లైన్స్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో పని చేయాలని అన్నారు. పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని, ఉపాధ్యాయులు శ్రద్ధ పెడితే కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందించవచ్చని అన్నారు. పీఎంశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, వివిధ హెడ్ క్రింద నిధులు మంజూరు చేసినప్పటికీ చాలా చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా అపరిశుభ్రత, నిరుపయోగంగా ఉన్న పాత సామాన్లు కనిపిస్తున్నాయని అన్నారు. పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ పూర్తి చేయాలని, ఆ వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ లను కలెక్టర్ ఆదేశించారు.

ఏక రూప దుస్తుల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంఈఓ లకు మెమో జారీ చేయాలని అన్నారు. వారం రోజులలో నోట్ బుక్స్, వర్క్ బుక్స్, పాఠ్య పుస్తకాల, ఏక రూప దుస్తుల పంపిణీ పూర్తి చేయడంతో పాటు వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని, సాంకేతిక సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు చేయాలని, పాఠశాలలకు విద్యార్థులు గైర్హాజరైతే రెగ్యులర్ ఫాలో అప్ ఉండాలని అన్నారు. పాఠశాలలకు పిల్లలు సరిగ్గా హాజరు కాకపోతే సిలబస్ సకాలంలో పూర్తి కావడానికి ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. పాఠశాలలకు విద్యార్థుల హాజరు 90 శాతం పైగా ఉండాలని అన్నారు. జిల్లాలో కొంతమంది విద్యార్థులు ఎఫ్.ఆర్.ఎస్. లో రిజిస్టర్ కాలేదని, వీరి రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయ్యే ఉపాధ్యాయుల జాబితా అందించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ లో పాఠశాలకు సంబంధించిన వివరాలు వంద శాతం అప్ డేట్ చేయాలని అన్నారు. పోర్టల్ లో త్రాగునీటి సరఫరా లేని పాఠశాలల వివరాల ప్రకారం క్రాస్ చెక్ చేసి 10 రోజుల్లో వివరాలు అందించాలని అన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన టాయిలెట్స్ ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు విద్యుత్ సరఫరా లేదని పోర్టల్ లో నమోదయిందని, ఆ వివరాలు క్రాస్ చెక్ చేయాలని అన్నారు. జిల్లాలో గుడిసెల్లో ఉంటున్న ప్రభుత్వ పాఠశాలలు, శిథిలావస్థలో ఉన్న పాఠశాలల స్థానంలో కంటైనర్ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అపార్ నెంబర్ జనరేట్ చేయాలని, ఆధార్ కార్డు లేని పిల్లలకు మండల కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు కూడా తప్పనిసరిగా అపార్ జనరేట్ కావాలని, దీనికి సంబంధించి ప్రైవేట్ పాఠశాలలకు గైడెన్స్ జారీ చేయాలనీ కలెక్టర్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్స్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, అవసరమైతే అదనపు కంప్యూటర్లను ప్రొక్యూర్ చేసి అందిస్తామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 56 వేలకు పైగా విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ ఉన్న 236 పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని అన్నారు. జీరో ఎన్ రోల్ మెంట్ ఉన్న పాఠశాలలోని స్టాఫ్ ను జిల్లాలో అవసరం ఉన్న పాఠశాలలకు బదిలీ చేయాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నిరుపయోగంగా ఉన్న పాత ఫర్నిచర్, ల్యాబ్ సామాగ్రినీ పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. స్థానిక సంస్థల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పిచ్చిమొక్కలు తొలగించాలని అన్నారు. పాఠశాలలో రెగ్యులర్ గా శ్రమదానం నిర్వహించాలని అన్నారు. పీఎం శ్రీ నిధులను పాఠశాలలు సమర్థవంతంగా వాడుకోవాలని అన్నారు. ఈ నిధులతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పన, క్రీడలు ఆడేందుకు సామాగ్రి ప్రొక్యూర్మెంట్ మొదలగు అవసరాలకు వినియోగించాలని అన్నారు. పక్కా ప్రణాళికతో పిఎం శ్రీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి ఇస్రో స్టేషన్ పరిశీలనకు టూర్ పంపే విధానం ప్లానింగ్ చేయాలని అన్నారు. విద్యార్థుల ఎంపికకు పాటించాల్సిన పద్ధతి పై గైడ్ లైన్స్ తయారు చేయాలని అన్నారు. విద్య అనేది తరగతి గదులలోనే కాకుండా మొక్కలు పెంపకం, అనర్గళంగా మాట్లాడటం, డిబేట్ లలో పాల్గొనడం, క్రీడలు ఆడటం, పాటలు పాడటం వంటి అనేక రకాలుగా ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇకనుంచి ప్రతి నెల 4వ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే గా నిర్వహించాలని, ఆ రోజు స్పోర్ట్స్, డిబేట్, పాటలు పాడటం, మొక్కల పెంపకం, మాక్ అసెంబ్లీ పిల్లలతో ఏర్పాటు చేయడం, పిల్లలు సరదాగా గడిపేలా ప్లానింగ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగపద్మజ, ఎం.ఈ.ఓ. లు, సి.ఆర్.పి. లు, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ లు, ఏఎంఓ., సిఎంఓ., ప్లానింగ్ కోఆర్డినేటర్ లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించాలని సూచిస్తూ, ఐక్యత, సౌభ్రాత్రతతో ముందుకు సాగితేనే శాంతి, సామరస్యంతో పాటు దేశ ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని, విజ్ఞానం%-%సాంకేతికతలో భారత్ ముందంజలో కొనసాగాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు దేశ బలమని గుర్తుచేస్తూ, గ్రామీణాభివృద్ధి ద్వారానే నిజమైన స్వాతంత్ర్యం ఫలిస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలని, దేశభక్తి మన హృదయాల్లో నింపుకోవాలని సూచించారు. భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## శరవేగంగా పారిశుద్ధ్య పనులు...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండల పరిధిలోని జీళ్ళచెరువు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో గురువారం ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. గత నాలుగు రోజులుగా విరామం లేకుండా వస్తున్న భారీ వర్షాలకు గ్రామంలోని అన్ని వీధుల్లో మురుగు నీరు నిల్వ ఉండగా వాటిని తొలగిస్తున్నారు. నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. దోమల నిర్మూలనకు చర్యలు తీసుకున్నారు. డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉంటే వాటిని పరిశీలించి నీటిని తొలగిస్తున్నారు. స్థలం ఓనర్లను పిలిపించి నీటినీ తొలగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, అయితగాని నాగేశ్వరరావు, సిబ్బంది రమేష్, గోపి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

## కూసుమంచి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం కూసుమంచి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రిజిస్ట్రేషన్ ఎలా జరుగుతున్నాయి సబ్ రిజిస్ట్రార్ ను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి, ప్రజలు ఏవిధంగా స్పందిస్తున్నారో దయాకర్ రెడ్డి సబ్ రిజిస్ట్రార్ ను వివరాలు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన స్థానికులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, జూకూరి గోపాలరావు, మాదాసు ఉపేందర్, చాట్ల పరుశురాం, చెన్నా మోహన్, బారీ వీరభద్రం, అర్వపల్లి జనార్ధన్, గుండా దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

## లింకు రోడ్డు పనులు ప్రారంభించాలి...సీపీఎం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలంలోని ఎం.వెంకటాయపాలెం నుంచి గోళ్ళపాడు వెళ్లే రహదారి లింకు పనులను తక్షణమే ప్రారంభించాలని సీపీఎం జిల్లా నాయకులు నంద్ర ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎం వెంకటాయపాలెం నుంచి గోళ్ళపాడు వెళ్లే లింకు రోడ్డుకు గత ఎనిమిది నెలల క్రితం మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారని కానీ ఇప్పటివరకు రహదారి పనులు ప్రారంభించలేదన్నారు. ఈ లింకు రహదారి పూర్తయితే ఖమ్మం జిల్లాలో జరిగే అతిపెద్ద జాతరైన కూడలి,మహబూబాద్ జిల్లాలో పేరుగాంచిన కొరివీరభద్ర స్వామి జాతరకు మార్గం సులభతరమవుతుందన్నారు. ప్రజలకు ఈ రహదారిని అందుబాటులోకి తీసుకవచ్చి ప్రయాణ మార్గాన్ని తగ్గించాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేసిన రోడ్డు 8 నెలలైనా కనీసం పనులు ప్రారంభించకపోతే ఇంకా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రసాద్ ప్రశ్నించారు. పొంగులేటి చొరవచేసి లింకు



రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖా కార్యదర్శులు జక్కంపూడి నాగేశ్వరరావు,ఏపూరి వరకుమార్,మండల నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు,పాపిట్ల సత్యనారాయణ,వడ్లమూడి మల్లయ్య,పోగు రామనాథం,గుర్రం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత విస్తృత పర్యటన...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత గురువారం విస్తృతంగా పర్యటించారు అనంతరం ఆమె మండలంలో గల గంగమ్మ చెరువు అలుగు పాలేరు నుంచి నరసింహుల గూడెం వెళ్లే రహదారులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు అందులో భాగంగా భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రోడ్డు దాటే సమయంలో పూర్తిస్థాయిలో జాగ్రత్తలు పాటించాలని ఆమె ప్రజలకు సూచించారు అనంతరం గ్రామస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వరద పరిస్థితిని పరశీలించాలని ఆమె అధికారులు కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన తుంబురు దయాకర్ రెడ్డి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని హట్య తండాలో బాదావత్ వీరన్న నీల కుమారుడి రిసెప్షన్ కార్యక్రమాన్ని కూసుమంచి విజయ రామ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, కూసుమంచి మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసు ఉపేందర్ రావు, మోదుగు వీరభద్రం, చాట్ల పరుశురాం, కొండ మైపాల్, గుండా దామోదర్ రెడ్డి, చెన్నా మోహన్, బాదావత్ నరేష్, భారీ వీరభద్రం, జనార్దన్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, బానోతు రవి, కందునూరి లక్ష్మీనారాయణ, ఏడుకొండలు, గుగులోతు లచ్చు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దండికి రేషన్ డీలర్ల సంఘం సభ్యుల సన్మానం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

సిపిఐ జిల్లా నూతన కార్యదర్శి దండి సురేష్ ను ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం రేషన్ డీలర్ల సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎదులాపురం లోని ఆయన నివాసంలో గురువారం కలిసి పుష్పగుచ్చాలను అందజేసి సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ షాప్ డీలర్ల అధ్యక్షుడు బానోతు వెంకన్న, మండల రేషన్ షాప్ డీలర్ల అధ్యక్షుడు తిప్పిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కవిత, జిల్లా కోశాధికారి ఎస్కే జానీమియా, ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు కందుకూరి వెంకటనారాయణ, శ్రీనివాస్, గొడ్డు గొర్ల శ్రీను ,రాఘవరావు తదితరులు పాల్గొన్నారు

## లింగారంతండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అధికారులు



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండలంలోని లింగారంతండాలో నూతనంగా నిర్మాణం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లను గృహనిర్మాణ శాఖ ఏఈ రవి, పంచాయతీ కార్యదర్శి జంగాల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు రవి నాయక్ పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తున్నారా లేదా కొలతలు వేసి పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ రవి కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, పూర్తి చేస్తున్న లబ్ధిదారులకు విడతల వారీగా నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు.